వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 06 అక్టోబర్ 2024

### శిల్పారామంలో ఈనెల

# 12, 13 తేదీల్లో దసరా ఉత్సవాలు

**కడప కార్పొరేషన్, అక్టోబరు 5, ప్రభాతవార్త:**



దసరా పండగ సందర్భంగా కడప శిల్పారామంలో ఈనెల 12, 13 తేదీల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. శనివారం కడప స్టేట్ గెస్ట్ హౌస్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ శిల్పారామంలోని సాంస్కృతిక కళావేదికపైన 12, 13 తేదీల్లో ఉదయం 10 నుంచి రాత్రి 8 వరకు సాంస్కృతి ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. కడప నగరవాసులు మహిళలు, పిల్లలు, పెద్దలు ఈ దసరా ఉత్సవాల్లో పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## అర్ధనారీశ్వరి అలంకారంలో కన్యకామాత

**పులివెందుల రూరల్, అక్టోబరు 5, ప్రభాతవార్త:**

పులివెందుల పట్టణంలోని అమ్మవారిశాలలో వెలసిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారు శనివారం అర్ధనారీశ్వరి అలంకారంలో బక్తులకు దర్శనమిచ్చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రధాన అర్చకులు శంకరయోగి నవీన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్ శ్రేష్ఠి, వాసవిక్లబ్ అధ్యక్షుడు సగళా మహేంద్ర, అవోపా అధ్యక్షుడు దినేష్, తదితరులు పాల్గొన్నారు.



# డిపాజిట్లు అధికం - బాటిళ్లు పై చౌక బేరం

### మద్యం ప్రియుల ఆనందం - గుత్తేదారులపై పెనుభారం

**రాజంపేట,అక్టోబర్ 05,ప్రభాతవవార్త :**

గత ప్రభుత్వ అధీనంలో నడుస్తున్న మద్యం షాపుల గడువు ముగయనుంది. దీంతో ప్రభుత్వ షాపులు రద్దు చేసి ప్రైవేటు పద్ధతిలో ప్రస్తుతం ప్రభుత్వం టెండర్లు పిలువనుంది అయితే ప్రస్తుత టెండర్లు డిపాజిట్లు అధిక మొత్తంలో నిర్ణయించింది. అయితే మద్యం బాటిళ్ల పైన ధరలు గతం కంటే చౌకగా విక్రయించే నిర్ణయాలు కూడా తీసుకోనున్నట్లు ఉంది. కొద్ది రోజుల్లోనే ప్రైవేటు మద్యం షాపులు పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. మద్యం ప్రియుల్లో చౌకధరకే మద్యం లభిస్తుందని ఆనందంలో ఉంటే కాంట్రాక్ట్ వేసే గుత్తేదారుల పై పెనుభారం పడనున్నట్లు తెలుస్తోంది. అన్నమయ్య జిల్లాలో 111 మద్యం షాపులకు ఈ నెల 12న టెండర్లు తెరవబోతుంది దీనికి గాను గత రెండు రోజుల నుండి టెండర్ల కోసం ధరఖాస్తు ప్రక్రియ ఈ నెల 9వ తేదీ వరకు జరుగుతుందని ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. దీనికి గాను ఒక్కొక్క ధరఖాస్తుకు రూ.2లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. లాటరీ పద్ధతి ద్వారా వేసే టెండర్ల ప్రక్రియ తగిలిన వారికి తగలని వారికి కూడా ఈ రూ.2 లక్షల రుసుము వాపసు ఇవ్వబడదని కూడా తెలిపింది. ఒక్కొక్కరు ఆయా ఏరియా పరిధిలో ఉన్న షాపులకు సంబంధించి ఎన్ని ధరఖాస్తులైనా వాపసు ఇవ్వబడని రూ.2లక్షల రుసుము చెల్లించి ఈ నెల 9వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవచ్చని ఆ ఏరియా లోని ఎక్సైజ్ సీఐలు సమాచారాన్ని తెలియజేయడం జరిగింది. మద్యం షాపులు దక్కించుకున్నవారు ప్రతి రెండు నెలలకు ఒకసారి 1/6వంతు మెదటి ఏడాది చెల్లించాల్సిన రూ.55,లక్షలు రూ,65 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా రెండవ ఏడాది ఒక్కో దానిపై రూ.71.50లక్షలు చెల్లించవలసి ఉంటుంది. అయితే ప్రస్తుతం ఈ మద్యం టెండర్లు రెండేళ్ల మాత్రమే అనుమతి నిచ్చారు. ఈ గడువు కూడా 30.09.2026కు ముగుస్తుందని కూడా తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ లక్షల్లో డిపాజిట్లు కట్టి మద్యం షాపులు పొందిన గుత్తేదారులకు మద్యం బాటిళ్లపై ఒక్క పైసా కూడా అధనంగా విక్రయించకూడదని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాల్సి ఉంటుంది. గత ప్రభుత్వంలో నేటి వరకు రూ.150, రూ,200లకు విక్రయించే మద్యం బాటిళ్ల



ధర కొత్త మద్యం పాలసీలో రూ.99లకే లభిస్తుందని తెలియజేయడంతో మద్యం ప్రియులలో ఆనందం నెలకొనినట్లు తెలుస్తోంది.

# 9 లోగా దరఖాస్తులు విచారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎన్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమా

**పీలేరు, అక్టోబరు 05 ప్రభాతవార్త:**

రెవెన్యూ కార్యదర్శులు తమ పరిధిలోని ఫ్రీ ఓల్డు భూముల దరఖాస్తులను ఈనెల 9 లోగా పరిశీలించాలని హెచ్ఎన్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమా అన్నారు. శనివారం పీలేరు రెవెన్యూ కార్యాలయంలో ఆమె వీఆర్వోల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వం 2003 సంవత్సరం ముందు ప్రభుత్వం వ్యవసాయానికి ఇచ్చిన డీకేటీ భూములను ఫ్రీ ఓల్డులో ఉంచిందన్నారు. మండలంలో అలాంటి భూములు 5వేల ఎకరాలు ఉన్నాయని ఆభూములు పట్టాలు తీసుకున్న వారు కానీ, వారి కుటుంబ సభ్యులుకానీ అనుభవిస్తూ ఉండాలన్నారు. ఆభూములను ఇతరులకు విక్రయించడం కానీ పక్కా నిర్మాణాలు కానీ, వ్యవసాయేతర పనులు కానీ చేసి ఉండరాదని స్పష్టం చేశారు. అలాంటి వాటిని ఫ్రీ ఓల్డులో విచారిస్తే వారే అనుభవిస్తున్నట్లు నిర్ధారణ జరిగితే ఆభూములను ఇతరులకు విక్రయించేందుకు చట్టపరంగా అనుమతి ఇస్తారని తెలిపారు. అందువల్ల భవిష్యత్తులో వివాదాలు రాకుండా భూములపై క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించాలని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు భీమేశ్వరరావు, డీటీలు సుబ్రమణ్యం, రెడ్డెప్పరెడ్డి, ఆర్ఐ చాణిక్య, వీఆర్వోలు పాల్గొన్నారు.

### గత 4 నెలలుగా కూటమి ప్రభుత్వంలో

# రాష్ట్రం ప్రశాంతం

- గత ప్రభుత్వంలో రాష్ట్ర సర్వనాశనం
- కూటమి ప్రభుత్వం రాకతో తిరిగి కోలుకుంటున్న రాష్ట్రం
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా



**రాయచోటి, అక్టోబరు 5, ప్రభాతవార్త:**

గత ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశనం అయిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లో రాష్ట్రం గత వైసీపీ అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, అవినీతి కబ్జాలబారి నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటూ ప్రశాంతంగా ఉందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా అన్నారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత మంచి పాలన అందించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు, అక్రమాలు తప్ప ఒక్క ఉద్యోగం కూడా కల్పించిన దాఖలాలు లేవన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పిన వైసీపీ అధినేత జగన్ నిరుద్యోగులను నిలువునా మోసం చేశారన్నారు. నేడు సనాతన ధర్మాన్ని కాపాడేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. మాజీ సీఎం జగన్ తన హయాంలో కడప బెంగళూరు రైలు మార్గాన్ని పక్కదోవ పట్టించారని రాయలసీమకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు చంద్రబాబు కలల ప్రాజెక్టు అని అది పూర్తి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. తిరుమల లడ్డు విషయంలో కూడా గత ప్రభుత్వం తీవ్ర అపచారం చేసిందని కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కల్తీ చేయడం క్షమించరాని నేరమన్నారు. రాష్ట్రం ఉచిత ఇసుక పాలసీ తేవడం జరిగిందని సామాన్య ప్రజలు కూడా నిర్మాణాలు చేసుకునేలా ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. శాంతి భద్రతల విషయంలో కూటమి ప్రభుత్వం కరినంగా వ్యవహరిస్తోందని తప్పు దోవ చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని చెప్పారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం మానుకొని అభివృద్ధికి సహకరించాలని ఆయన హితవు పలికారు.

## టీడీపీ నాయకుడు కొండ్రెడ్డి అరెస్ట్

- దూషించాడని తహసీల్దారు ఫిర్యాదు



**తంబళ్లపల్లె, అక్టోబరు 5, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలం అన్నగారిపల్లెలో భూ వివాదాంపై టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మద్దిరెడ్డి కొండ్రెడ్డి తంబళ్లపల్లె తహసీల్దారు హరిప్రసాద్‌ను దుర్భాషలాడినందుకు ఆయన ఫిర్యాదు మేరకు కొండ్రెడ్డిని శనివారం ఉదయం ఆయన స్వగృహంలో తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి ఎస్సై గాయత్రి ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకొని మదనపల్లె డీఎస్పీ ఆఫీసుకు తరలించారు. కొండ్రెడ్డి అరెస్టు విషయం తెలుసుకున్న ఆయన అనుచరులు మదనపల్లె చేరుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసులు కొండ్రెడ్డిని అక్కడి నుంచి ములకలచెరువుతో పాటు పలు పోలీసు స్టేషన్లకు రౌండప్ చేసి ఆయన అనుచరులను పక్కదోవ పట్టించారు. తంబళ్లపల్లె నియోజకవర్గలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తహసీల్దారు హరిప్రసాద్ వివరాల మేరకు మండలంలోని అన్నగారిపల్లిలో పాఠశాల పరిసరాలలో సర్వే నెంబరు 51లో 42 సెంట్లు ప్రభుత్వ భూమి సీలింగ్ భూమి ఉంది. ఈ భూమి కొంత మంది ఆక్రమించుకొని గొర్రెల దొడ్లు, ఎరువుల దిబ్బలుగా ఉపయోగించుకుంటున్నారు. ఈ విషయమై గ్రామస్థులు చాలా కాలంగా ఫిర్యాదులు చేస్తూ ఆ స్థలాన్ని స్మశాన వాటికకు కేటాయించాలని ఫిర్యాదులు చేస్తూ వచ్చారు. అప్పటి అధికారులు పట్టించుకోకపోవడంతో మరోమారు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. తహసీల్దారు స్పందించి క్షేత్రసస్థాయిలో పర్యటించి అక్కడ ప్రభుత్వ సిలింగ్ భూమిని గుర్తించి శుభ్రం చేయించారు. ఆ సమయంలో 5 మంది ఆక్రమణదారులు స్థలం శుభ్రం చేయిస్తున్న రెవెన్యూ అధికారులపై దూషణలకు దిగి పనులను అడ్డుకున్నారు. అలాగే వారు టీడీపీ నాయకుడు కొండ్రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన గురువారం సాయంత్రం తంబళ్లపల్లె తహసీల్దారు హరిప్రసాద్ మదనపల్లె సబ్ కలెక్టరు కార్యాలయంలో విధి నిర్వహణలో ఉండగా ఫోన్‌లో నానా దుర్భాషలాడి దూషణలకు దిగాడు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సూచనల మేరకు కొండ్రెడ్డి, ఆక్రమణదారులు సుబ్బారెడ్డి, చలపతినాయుడు, నాగలక్ష్మి, వెంకటరమణ నాయక్, మల్లికార్జునలపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శనివారం కొండ్రెడ్డిని ఇద్దరు ఎస్సైలు, 15 మంది పోలీసు సిబ్బంది కాపు కాచి అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం మదనపల్లికి తరలించారు.

### నాకే రక్షణ లేకపోతే మా సిబ్బంది గతేంటి : హరిప్రసాద్



మండలంలోని అన్నగారిపల్లె స్థల వివాదం కొన్నేళ్లుగా కొనసాగుతోంది. అక్కడి ప్రజల ఫిర్యాదుతో ఆ స్థలం ప్రభుత్వ స్థలంగా గుర్తించి శుభ్రం చేస్తుంటే ఆక్రమణదారులు దుర్భాషలాడడం ఎంత వరకు సమం జసమని నాకే రక్షణ లేకపోతే మా రెవెన్యూ సిబ్బంది పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు.

### టీడీపీ కార్యకర్త గుండెపోటుతో మృతి

పీటీఎం మండల కాయలవాండ్లపల్లెకు చెందిన సూర్యనారాయణ(62) జయచంద్రలు శనివారం కొండ్రెడ్డిని మదనపలెలకు తరలించిన విషయం తెలుసుకొని ద్విచక్ర వాహనంలో మదనపల్లెకు వెళ్లారు. పోలీసులు కొండ్రెడ్డిని తిరిగి తరలిస్తుండగా తంబళ్లపల్లెకు వస్తున్నారని తెలిసి వీరు ఇరువురు తంబళ్లపల్లెకు చేరుకున్నారు. భోజనం సమయం కావడంతో తంబళ్లపల్లె క్రాస్ రోడ్డులో ఓ హోటల్ వద్ద ద్విచక్ర వాహనం ఆపి దిగుతుండగా సూర్యనారాయణ గుండెపోటుకు గురై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందాడు. టీడీపీ కార్యకర్త సూర్యనారాయణ మృతిపై మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, నాయకులు పురుషోత్తం, సామిరెడ్డి, ధనశేఖర, దండువారిపల్లె రమణ, ఎర్రసాని సుధాకర్, అశోక్‌లు సంతాపం ప్రకటించారు.

### జిల్లాలో కడప అనే పదాన్ని

## పునరుద్దరించాలని ముఖ్యమంత్రికి వినతి



**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**

జిల్లా పేరులో "కడప" అనే పదాన్ని పునరుద్ధరణ చేసి జిల్లా పేరును వైయస్సార్ కడప జిల్లాగా మార్చాలని శనివారం బొల్లవరం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పట్టణంలోని ప్రముఖ వైద్యులు, కవులు, ప్రైవేట్ పాఠశాలల అధ్యాపకులు, ఎన్జీఓ ప్రతినధులు వినతిపత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేష్ రాష్ట్ర విభజన హామీల ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు పాతకోట శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కడప అనే పదాన్ని తొలగించడం పట్ల జిల్లా ప్రజలే కాదు కోట్లాది వేంకటేశ్వర స్వామి భక్తులే కూడ మనోవేదన చెందారని, కడప అనే పదానికి వేల సంవత్సరాల చరిత్ర ఉందని, మౌర్యులు శాతవాహణులు, బ్రిటిష్ వారి వరకు కడప అనే పదాన్ని గౌరవించారని, ఈ ప్రాంతాన్ని తిరుమల తొలి గడప అంటారు కాబట్టే అంత విశిష్ఠత ఉందని తిరుపతి, తిరుమల, కడప అని ఈ మూడు పదాలను ఎవరు విడదీయలేరన్నారు. తిరుమల ప్రసాదానికి ఎంతో ప్రాశిస్థత ఉందో కడపకు కూడ అంతే ప్రాశ్యస్థత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి, డా.శంకర్ రెడ్డి, డా.బ్రహ్మేశ్వర్ కుమార్ మరియు డా.రాజారామ్మోహన్ రెడ్డి, డా.నరసింహా రెడ్డి, డా.నందీశ్వర్ రెడ్డి, డా.యోగానంద రెడ్డి, డా.సర్వేష్, డా.విజయభాస్కర్, ప్రముఖ కవి జింకా సుబ్రమణ్యం, ప్రొద్దుటూరు ఎన్జీఓ అసోసియేషన్ సెక్రటరీ రామసుబ్బయ్య, లేపాక్షి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వీర రాఘవరెడ్డి, అధ్యాపకులు మెడికల్ రెప్రసెస్ టేటివ్ నాయకులు నరసింహా రెడ్డి, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**



వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని నియమించారు. రాష్ట్ర వైసీసీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా అనుభవం మరియు మంచి వాక్చాతుర్యం అధికార పక్షం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండబెట్టడంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ముందు వరుసలో ఉంటారు. ఈ నేపధ్యంలో రాష్ట్ర అధికారిగా నియమించడం పార్టీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్

**దువ్వూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**



దువ్వూరు మండల తహసీల్దార్‌గా శనివారం అక్బర్ బాషా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న మధురవాణి బద్వేల్ ఆర్డీఓ కార్యాలయంలో ఏఓగా బదిలీ చేశారు. ఆమె స్థానంలో బద్వేల్ ఆర్డోఓ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న అక్బర్ బాషాను తహసీల్దార్‌గా నియమించారు. బాధ్యతలు చేపట్టిన సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సేవలు అందజేస్తాం అన్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని సిబ్బందిచే సమావేశం నిర్వహించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఐఎంఏ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు ఐఎంఏ సభా భవణంలో శనివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అందులో అధ్యక్షులుగా డాక్టర్ త్యాగరాజ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సాయి ప్రసాద్, కోశాధికారిగా డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి ఉన్నారు. ఈ సంధర్భంగ వీరు మాట్లాడుతూ మమ్మల్ని ఎంపిక చేసినందుకు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఐఎంఏ బలోపేతానికి తాము సభ్యులందరి సహకారం తీసు కొని ముందుకు వెళతామని, వైద్యుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేస్తామని, అదేవిధంగా ఐఎంఏ తరపున ప్రొద్దుటూరు ప్రజలకు వివిధ రకాల వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.







### ఉపాధ్యాయులే సమాజ నిర్మాణానికి

# పునాదిరాళ్లను మొలిచే నిపుణులు

యోగివేమన యూనివర్సిటీ ఉప కులపతి కృష్ణారెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**

స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవార్డు టీచర్స్ అసోసియేషన్ మరియు సంస్కృతి స్వచ్ఛంద సంస్థల ఉమ్మడి సారధ్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ప్రముఖ కవి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గానుగపెంట హనుమంత రావు గారి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా యోగివేమన విశ్వవిద్యాలయ ఉప కులపతి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సంధబ్బంగా ఉప కులపతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంత ఉన్నత స్థానానికి ఎదిగిన గురువు అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది ఓనమాలు నేర్పిన వారే, కాలేజి, విశ్వవిద్యాల అధ్యాకులందరి స్థానం వారి తర్వాతనే. ఈ రోజు అటువంటి గురువులను సన్మానించే అవకాశం నాకు కల్పించిన సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేసుకుంటున్నానన్నారు. ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి గారు మాట్లాడుతూ 2015 సంవత్సరం నుండి అవార్డు టీచర్స్ అసోసియేషన్ సంస్థతో కలిసి ఈ అవార్డులను బహుకరిస్తున్నాము. ప్రశంసా పన్నీరు లాంటిది ఈ చిన్న ప్రోత్సాహంతో ఉపాధ్యాయులు మరింత గురుతర ప్రోత్సహంతో ఉపాధ్యాయులు మరింత గురుతర బాధ్యత నిర్వహించి విధ్యార్థులకు బంగారు బాట వేస్తారని ఆశిస్తున్నానన్నారు. ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రమ్మ మాట్లాడుతూ సంస్కృతి స్వచ్ఛద సేవా సంస్థ మరియు అవార్డు టీచర్స్ అసోసియేషన్ కలిసి సంయుక్తంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 5వ తేదిన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు పట్టణానికి చెందిన రాష్ట్ర అవార్డు గ్రహీత శ్రీ చంద్రశేఖర్, డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి, ఆట అసోసియేషన్‌కు చెందిన శ్రీ విజయమోహన్ రెడ్డి, అరకటవేముల హరి నారాయణ, రమణయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలకు, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉపాధ్యాయులుగా ఉత్తమ సేవలించిందిన దాదాపుగా 50మందిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రభకుమార్ వ్యాఖ్యాతగా ఉండి బహుమతులను అలరించారు.

### అంగన్‌వాడీ స్కూల్లో

## చెడిపోయిన గుడ్లపై విచారించిన ఐసీడీఎస్ సిబ్బంది

**సిద్ధవటం, అక్టోబరు 5, ప్రభాతవార్త:**

సిద్దవటం మండలం మాధవరం గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ స్కూల్లో పిల్లలకు వడ్డించే గుడ్లు నాణ్యతగా లేవని ఫిర్యాదులు అందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగన్‌వాడీ స్కూలలో శనివారం విచారించారు. అంగన్‌వాడీ స్కూలులో పిల్లలకు అందించే పౌష్టికాహారం కోడిగుడ్లు చెడిపోవడం మరియు చిన్న సైజు గుడ్లు వస్తున్నాయని ఈ పాడైపోయిన గుడ్లను తింటే పిల్లల ఆరోగ్యం పాడవుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఏసీడీపీ సీవో శోభారాణి మాట్లాడుతూ పిల్లలకు పిల్లలకు అందించే కోడిగుడ్ల నాణ్యత లేవని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టామని అంగన్‌వాడీ స్కూల్లో పిల్లలకు అందించే కోడిగుడ్లను పరిశీలించగా నాణ్యత లోపాలు ఉన్నాయని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మాధవరం-1 అంగన్‌వాడీ టీచర్ సుబ్బులక్ష్మిని అడిగి అన్ని వివరాలు సేకరించామని అంగన్‌వాడీ స్కూళ్లకు కోడిగుడ్ల సరఫరా చేసే కాంట్రాక్టర్ నాణ్యత లోపం ఉన్న కోడిగుడ్లను తీసుకొని మంచి గుడ్లను సరఫరా చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీవిద్య, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





ప్రొద్దుటూరు అమ్మవారి శాలలో శారదా దేవి అలంకారం



ప్రొద్దుటూరు శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ధైర్య లక్ష్మిదేవి అలంకారం

## బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ

**దువ్వూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**



దువ్వూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రామకృష్ణయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. దువ్వూరుఇంచార్జ్ ఎంపీడీఓగా పనిచేస్తున్న శివప్రసాద్ నుండి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. గోపవరం ఎంపీడీఓగా పనిచేస్తూ దువ్వూరుకు బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈఓపిఆర్డిగా పనిచేశానని అందువల్ల పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తానని, అలాగే మండలంలో ఉన్న సమస్యలపై ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ సంధర్భంగా పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బాధ్యతలు చేపట్టిన సంధర్భంగా కలిశారు.

## పార్వతి దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి



**దువ్వూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**

స్థానిక అమ్మవారి శాల వీధిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం నందు అమ్మవారు శనివారం సాయంత్రం పార్వతి దేవిగా భక్తులకు దర్శణం ఇచ్చారు. దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో మండలంలోని ఆర్యవైశ్యులు, అలాగే ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఉభయదాతలు అమ్మవారిని దర్శించుకు న్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్య వైశ్య సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## బాలుని ఆచూకిపై ముమ్మరంగా గాలింపు

**దువ్వూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరు హరిజనవాడకు చెందిన అమర్ అనే రెండు సంవత్సరాల బాలుడు గురువారం సాయంత్రం తప్పిపోయినట్లు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. శుక్రవారం అగ్నిమాపక శాఖకు సంబంధించిన సిబ్బందితోనూ అలాగే దువ్వూరులోని వివిధ రహదారులలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా బాలుని ఆచూకి కోసం పరిశీలించామన్నారు. వారి ఇంటికి సమీపంలోనే కేసీకాలువ ఉన్నందున ప్రమాదవశాత్తు ఏమైనా జరిగిందా అనే ఉద్దేశంతో కాలువలో ముమ్మరంగా గాలిస్తున్నామన్నారు. అలాగే ఎవరైనా కిడ్నాప్ చేశారనే ఉద్దేశంతో వివిధ ప్రాంతాలలో సీసీ కెమెరాలను కూడ రూరల్ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో పరిశీస్తున్నట్లు తెలిపారు. బాలుని ఆచూకి ఎవరికైన దొరికితే దువ్వూరు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## అన్నపూర్ణా దేవీ నమోస్తుతే

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**



శరన్నవ రాత్రి ఉత్సవాలు రాజంపేటలో 3వ రోజుకు చేరాయి. సాక్షాత్తు పరమ శివునికే బిక్ష అన్నపూర్ణా దేవి అలంకారంతో శరన్నవ రాత్రి ఉత్సవాలకు కొత్త శోభ కనిపించింది. స్థానిక అమ్మవారి శాలలో వాసవీ మాత అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అదేవిధంగా చౌడేశ్వరి దేవి ఆలయంలోనూ, సాధు కామాక్షమ్మ ఆలయంలోనూ అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. మధ్యాహ్నం, రాత్రి అలంకరణ అభిషేకాలు, అలంకరణల తర్వాత ప్రసాద వితరణ చేశారు.

## 7 నుండి
## సబ్సిడీ శనగల కోసం రిజిస్ట్రేషన్లు

**తొండూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త ః**

తొండూరు మండలంలో ఈనెల 7వ తేదీ సోమవారం నుండి సబ్సిడీ శనగల కోసం రైతులు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మధుసూధన్‌రెడ్డి తెలిపారు. శనగలు కావల్సిన రైతులు రైతుసేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. జేజీ11 రకం శనగలు రాయితీపోను కిలో రూ.70.50పైసలు చొప్పున రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మండలానికి 2319 క్వింటాళ్ల శనగలు మంజూరయ్యాయని, ఈనెల 15వ తేదీ నుండి విత్తనాలు పంపిణీ ఉంటుందన్నారు. శనగలు తీసుకున్న రైతులు తప్పనిసరిగా టెబుకోనాజోల్ మందుతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకుంటే ఎందు తెగులు, తడి వేరుకుళ్ల తెగులు ఉధృతిని తగ్గించవచ్చునని ఆయన తెలిపారు.

**- కొండాపురం :**

కొండాపురం మండలానికి 3042 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరైనట్లు మండల వ్యవసాయాధికారి రామాంజులరెడ్డి తెలిపారు. మండలంలోని రైతు సేవా కేంద్రం2 నందు అన్ని రైతు సేవా కేంద్రాల ఇన్‌ఛార్జిలతో శనివారం ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనగలు క్వింటాలు రూ.9400 కాగా ప్రభుత్వం 25శాతం సబ్సిడీ ఇస్తోందని, క్వాంటాలుకు రైతుకు రూ.7050 చొప్పున చెల్లించాలన్నారు. ఆయా రైతు సేవా కేంద్రాలలో రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. విత్తనాలు కావల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, సెల్‌ఫోన్‌తో రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి రాయితీ శనగలు పొందాలన్నారు.

## నూతన వ్యవసాయ పద్ధతులతో అధిక ఆదాయం



**కలికిరి, అక్టోబరు 5, ప్రభాతవార్త:**

కేవీకే, కలికిరిలో శనివారం ప్రధానమంత్రి కిసాన్ నిధులు విడుదల కార్యక్రమాన్ని రైతులు ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. ఈ సందర్భంగా డా.కె.మంజుల(కేవీకే సమన్వయకర్త) మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు గౌరవ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ సమ్మేళన్ ప్రోగ్రాంలో 18వ విడత పంట సాయాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేశారని తెలిపారు. మన ప్రాంత రైతులకు కృత్రిమ పురుగు మందులు, తెగుళ్ల మందుల వాడకంపై ఖర్చు తగ్గించి, నూతన వంగడాలు సాగు చేస్తూ సేంద్రియ పద్ధతులను అవలంబించి అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. బీజేపీ కిసాన్ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జి కోసూరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మన ప్రంత రైతులు మందులు, తెగుళ్ల మందులపై ఖర్చు తగ్గించి నూతన వంగడాలు సాగు చేస్తే సేంద్రియ పద్ధలును అవలంభించి అధిక ఆదాయం పొందవచ్చన్నారు. వ్యవసాయంలో కేవీకే ద్వారా ఆధునిక పద్ధతుల్ని రైతులు తెలుసుకొని ఆచరించాలన్నారు. జిల్లా సేంద్రియ వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మనం రోజు తినే పండ్లు, కూరగాయలు, ఆహార ధాన్యాలలో పోషక విలువలు పెంచి పురుగు మందుల అవశేషాలు లేకుండా చేయడానికి రైతులు వారికున్న పొలంలో కనీసం కొంత పొలంలో సేంద్రియ వ్యవసాయాన్ని పాటించాలని తెలిపారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్న రైతులు సుబ్రమణ్యం, శశి, స్వాతి, ఆనంద్ సేంద్రియ వ్యవసాయంపై తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహానంది వ్యవసాయ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, కేవీకే శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ గ్రామంలో ఎప్పుడూ నీటి సమస్యలే..



**సిద్దవటం, అక్టోబరు 5, ప్రభాతవార్త:**

సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ రామకృష్ణాపురంలో గత కొన్ని రోజులుగా మంచినీళ్లు రావడం లేదని ఆ ప్రాంత మహిళలు నిరసన వ్యక్తం చేశారు. మా గ్రామంలో ఎప్పుడూ నీటి సమస్యలే తప్ప సమస్య పరిష్కారం చూపడం లేదని వారానికి ఒక్క రోజు మాత్రమే వస్తాయని అది కూడా కేవలం ఒక గంట మాత్రమే వదులుతారని నీటితో సమస్యలు పడుతున్నామని ఎక్కడ బోర్లు కూడా లేవని చాలా సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు ఎవరూ పట్టించుకోలేదని ఆ గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని నీటి సమస్యను త్వరగా పరిష్కరించాలని లేనిపక్షంలో హైవే రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తామని మహిళలు ఆక్రోశం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్యను వివరణ కోరగా సిద్దవటం పెన్నానది వద్ద మాధవరానికి వచ్చే పైపులైను వద్ద సమస్య ఉందని రామకృష్ణాపురంలో నీటి సమస్య పరిష్కారం కోసం ఆ ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని ఆయన అన్నారు. ఆ ప్రాంతంలో కొన్ని నీటి సమస్యలపై కూడా ఫిర్యాదులు వచ్చాయని అవన్నీ పూర్తిగా విచారిస్తానని నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

## అన్నపూర్ణదేవి అలంకారంతో...

**సిద్దవటం, అక్టోబరు 5, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం ఉప్పరపల్లె గ్రామ పంచాయతీ సాయినగర్‌లో దసరా ఉత్సవాల్లో భాగంగా భావనారాయణ స్వామి ఆలయంలో శరన్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3వ రోజు అన్నపూర్ణాదేవి అలంకారాలతో అమ్మవారు దర్శనమిచ్చారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి తెదేపా నేత పుత్తా బాబు మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని ప్రతి ఒక్కరూ దర్శనం చేసుకోవాలని దసరా పండగ సందర్భంగా చివరి రోజున గ్రామోత్సవం, ప్రత్యేక కోలాట భజన కార్యక్రమం ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరూ అమ్మవారి దర్శనం చేసుకోవాలన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి

**రామాపురం, అక్టోబరు 5, ప్రభాతవార్త:**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని నీలకంఠరావుపేటలోని అమ్మవారిశాలలో దసరా ఉత్సవాలలో భాగంగా శనివారం అన్నపూర్ణాదేవి భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా భక్తులకు సృష్టికి మూలమైన జగజ్జీవని అన్ని ప్రాంతాలు సమిష్టితో సస్యశ్యామలంగా ఉండేలా అన్నదాతను ఆదుకోవమ్మ అని భక్తులు కోరుకున్నారు. అనంతరం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు.

**శారదా దేవి దర్గామాతాజీ**

మండలంలోని దర్బారు నగరంలో మీ అనంత ఆశ్రమంలో కొలువైన శ్రీ సద్గురు దర్గామాత శనివారం శారదాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సహస్రనామ కుంకుమార్చనలు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వైఎస్ జగన్ పరిశ్రమలు తెస్తే.. బాబు తరలిస్తున్నారు

**పులివెందుల, అక్టోబరు 5, ప్రభాతవార్త ః**

వైకాపా హయాంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కడపకు పరిశ్రమలు తీసుకువస్తే ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు వాటిని తరలిస్తున్నారని, దీని వల్ల జిల్లాలో నిరుద్యోగం మరింత పెరుగుతుందని వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామలక్ష్మణ్‌రెడ్డి, జిల్లా కోశాదికారి రాఘవేంద్రారెడ్డిలు అన్నారు. పులివెందులలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలోని కొప్పర్తి టెక్నాలజీ సెంటర్ అమరావతికి తరలింపుతో కడప జిల్లాకు తీరని అన్యాయం జరిగిందన్నారు. అంతర్జాతీయ ఇంజినీరింగ్ ప్రమాణాలు, స్కిల్ నైపుణ్యాలతో శిక్షణ కల్పించేందుకు తీసువచ్చిన టెక్నాలజీ సెంటర్ తరలిస్తూ జీవో ఇవ్వడం ఆరుణం అన్నారు. ఇప్పటికైనా ఈ సెంటర్‌ను ఇక్కడ కొనసాగించాలని, లేకపోతే ఉద్యమం తప్పదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు భాగ్యరాజు, హర్షద్, సాయి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట డీఎఫ్ఓగా జగన్నాథ్ సింగ్ నియామకం

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా అటవీ శాఖ అధికారిగా 2013 బ్యాచ్‌కు చెందిన జగన్నాథ్ సింగ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేస్తున్న వివేక్ తిరుపతికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అనకాపల్లి డీఎఫ్ఓగా పనిచేస్తున్న జగన్నాథ్ సింగ్‌ను నియమించారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

## పులివెందుల ఆర్డీవోగా బాధ్యతలు

**పులివెందుల, అక్టోబరు 5, ప్రభాతవార్త ః**



పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారిగా భాను శ్రీలక్ష్మి అన్నపూర్ణ ప్రత్యూష శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తుండిన ఆర్డీవో వెంకటేశులును ప్రభుత్వం బదిలీ చేయగా ఆయన స్థానంలో ప్రత్యూష బాధ్యతలు చేపట్టారు.

## అష్టలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవిమాత





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త :**

దసరా ఉత్సవాలలో భాగంగా శనివారం బద్వేలు పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వి.సుబ్బారావు,గౌరవ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్, రాచపూడి సాయిక్రిష్ణ సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీలు సగళా సురేష్‌బాబు, వైభవ్ ప్రసాద్, ఉపాధ్యక్షులు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు తో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో తెల్లవారుజామునుంచే వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల విశేష పూజలు వేదపండితులు బోయలకుంట్ల సుబ్బనరసయ్య బృందం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తులు, భక్తి, శ్రద్ధలతో వాసవి మాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రసాదాలన స్వీకరించారు. రాత్రి అష్టలక్ష్మిదేవి అలంకారంలో వాసవిమాత అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగాకొప్పరపు వైభవ్ ప్రసాద్, సతీమణి సువర్ణ లత, నూతి శ్రీనివాసులు, సతీమణి మహాలక్ష్మి, కుటుంబ సభ్యులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణ ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో తరలివచ్చి వాసవిమాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటి సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన విజయకుమారికి ఘన సన్మానం

**బద్వేలు అర్బన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త :**



తెలంగాణా రాష్ట్రం, గజ్వాల జిల్లాలో వెంకటేశ్వర యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ హైడ్రో జియాలజికల్ అండ్ జియో ఫిజికల్ స్టడీస్ ఆఫ్ పెద్దవంక వాటర్ పై చేసిన పరిశోధనకు గాను బద్వేలుకు చెందిన విజయకుమారి అనే యువతి డాక్టరేట్ పొందిన విషయం విధితమే. కాగా ఈ డాక్టరేట్ అంశాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని రత్నం ఇంగ్లీషు మీడియం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా బద్వేలు తహశీల్దారు ఉదయభాస్కర్‌రాజు, అర్బన్‌ఎస్ఐ రవికుమార్, ఏఎస్‌డబ్ల్యుఓ ఆనందరావు, సంఘమిత్ర సొసైటీ అధ్యక్షులు సొద్దల పెంచలయ్య, అడ్వకేట్ సూర్యనారాయణరెడ్డి లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివినపుడే ఇలాంటి డాక్టరేట్‌లు మరెన్నో పొందడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ప్రజాసంఘాల నాయకుడు ఓఎస్‌వి.ప్రసాద్ కుమార్తె అయిన విజయకుమారి డాక్టరేట్ పొందడం పై ఆమెను అభినందిస్తూ రత్నం పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తహశీల్దారు, ఎస్ఐలతోపాటు పలువురిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య, ఉపాధ్యాయులు చెంద్రాయుడు, సరోజమ్మ, రమాదేవి, జయమ్మ, కల్పన, రజియా, హసీనా, రాజాకుమారి, బ్యూలా, వెంకటయ్య, డేవిడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ అవతార అలంకారంలో దర్శనమిచ్చిన కోదండరామస్వామి





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త :**

పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో శనివారం దసరా ఉత్సవాలను ఆలయ కమిటి అధ్యక్షులు పేర్ల జనార్ధన్, సెక్రటరీ గుబ్బా వెంకటేశ్వర్లు ,జాయింట్ సెక్రటరీ బచ్చునాగేశ్వరరావు, ట్రెజరర్ కొండపల్లి సాయికుమార్, ఉపాధ్యక్షులు తులసి సుబ్రమణ్యంతో పాటు వివిధ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, సహస్ర నామార్చన నిర్వహించారు. అనంతరం రాత్రి స్వామివారు శ్రీకృష్ణ అవతార అలంకారంలో దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా టీడీపీ జిల్లా వాణిజ్యవిభాగం జిల్లా జనరల్ సెక్రటరి కనమర్లపూటి శ్రీరామచంద్ర వరప్రసాద్, సతీమణి శ్రీదేవితో పాటు పలువురు ఉభయదారులకు స్వామివారి సన్నిధిలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మదళ్లపల్లె సత్యం, సగళా నాగరాజ, బ్రహ్మాదండు వెంకటసుబ్బయ్య, యలకంటి సుబ్బరాయుడు, సతీష్, వల్లంకొండు సత్యనారాయణ, చాటకొండు సుబ్బారావు, కొలిశెట్టి శివప్రసాద్‌రావు,పబ్బతి చక్రపాణి, తులసి సుబ్బారావు, పలువురు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**వేంపల్లె, అక్టోబరు 5, ప్రభాతవార్త ః**



పులివెందుల నియోజకవర్గంలో గురు, శుక్రవారాల్లో వీచిన గాలి, వాన, పిడుగుపాటుకు విపరీత నష్టం జరిగిందని, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకుడు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలంలోని అలిరెడ్డిపల్లె, తువ్వపల్లె, కుమ్మరాంపల్లె, ఇడుపులపాయ, తదితర గ్రామాల్లో సుమారు 100 ఎకరాల్లో దెబ్బతిన్న వరిపంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరిపంట సాగుకు ఒక్కొక్క ఎకరాకు దాదాపు రూ.40వేలు ఖర్చు చేశారని, ఇందులో రైతులు, కౌలు రైతులు కూడా ఉన్నారన్నారు. ఈ నెలాఖరుకు పంట చేతికి వచ్చేదని, అటువంటి పరిస్థితుల్లో పంట 100శాతం చేతికి రాకుండా పోవడంతో రైతులు, కౌలు రైతులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. సింహాద్రిపురం మండలంలోని గురిజాల, చెర్లోపల్లె, బిదినంచెర్ల గ్రామాల్లో అరటిపంట పూర్తిగా దెబ్బతిందన్నారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వర్‌రావు, వేంపల్లె మండల వ్యవసాయాధికారి రాజేంద్రప్రసాద్‌తో తులసిరెడ్డి ఫోన్ ద్వారా మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేంద్రీయ, జీవన ఎరువులతో అధిక లాభాలు



**వేంపల్లె, అక్టోబరు 5, ప్రభాతవార్త ః**

సేంద్రీయ, జీవన ఎరువుల వాడకం వల్ల పెట్టుబడులు తగ్గడంతో పాటు అధిక లాభాలు ఉన్నాయని నవభారత్ కంపెనీ ప్రతినిధులు కె.సుదర్శనాచారి అన్నారు. వేంపల్లె మండలంలోని తాళ్లపల్లె, కత్తులూరు గ్రామాల్లో శనివారం రైతులకు నవభారత్ ఫర్టిలైజర్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రీయ ఎరువులు ఉపయోగించడం వలన అధికపూత, దిగుబడులు వస్తాయన్నారు. జీవన ఎరువులు పంటకు భూమిలోని మిత్ర పురుగులైన సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావల్సిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తి పెంచుతాయన్నారు.

## దొంగతనాలపై అవగాహనకు కరపత్రాల పంపిణీ

**పులివెందుల రూరల్, అక్టోబరు 5, ప్రభాతవార్త ః**

పులివెందులలో జరుగుతున్న దొంగనాలతో అటు ప్రజలకు, ఇటు పోలీసులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. దొంగలు ఎటువైపు నుండి వచ్చి దొంగతనాలు చేస్తున్నారో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో దొంగతనాలు జరిగే విషయాలపై అర్బన్ సీఐ జీవన్ గంగనాథ్‌బాబు, ఎస్సై నారాయణలు కరపత్రాలను ముద్రించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దొంగతనాలు, మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేదుకు పోలీసుల ఆధ్వర్యంలో ఈ కరపత్రాలు పంపిణీ చేశామన్నారు.

## భక్తి, శ్రద్ధలతో నరసింహుడికి పూజలు

**తొండూరు, అక్టోబరు 5, ప్రభాతవార్త ః**

మండల కేంద్రమైన తొండూరులో శనివారం నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వాతినక్షత్రం సందర్భంగా పాటిమీద వెలసిన శ్రీనవ నారసింహ సహిత లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్‌వోడీ శంషాద్ బేగంకు పీహెచ్‌డీ




**వేంపల్లె, అక్టోబరు 5, ప్రభాతవార్త ః**

ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఫిజికల్ డైరెక్టరుగా పనిచేస్తున్న శంషాద్‌బేగం పీహెచ్‌డీ పట్టా పొందారు. తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో ఉన్న ఫిజికల్, స్పోర్ట్స్ యూనివర్శిటీ వారు ఈమెకు పీహెచ్‌డీ పట్టా పొందారు.


**CHANGE OF NAME**

• I . ALISETTY MANNAIAH, S/O ALISETTY SUBBAIAH (OLD NAME), PASSPORT NO: K2093537, VENKATARAJUPALLI VILLAGE, VENKATARAJUPALLI POST, CHITVEL MANDAL, ANNAMMAYYA DIST, A.P HAS CHANGED HIS NAME AS ALISETTY MANAIAH, S/O ALISETTY SUBBAIAH (NEW NAME).

**IndusInd Bank ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్**
# 1-10-72, 3వ అంతస్తు, అశోక్ జనార్ధన చాంబర్స్ బేగంపేట, హైదరాబాద్-500016, ఫోన్ : (040) 40916229

**అనుబంధం-IV (రూల్ 8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) (SARFAESI Act) క్రింద ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **ఋణగ్రహీత : మెసర్స్ షేక్ దాదా సాహెబ్ మరియు హామీదారులు శ్రీ షేక్ దాదా సాహెబ్, శ్రీమతి షేక్ కరీమున్నీసా బేగం తేది. 16-02-2024న డిమాండ్ నోటీస్** జారీచేయబడినది. 23-02-2024న ది హిందూ (ఇంగ్లీష్) & ఆంధ్రప్రభ (తెలుగు) వార్తాపత్రికలలో పత్రికా ప్రచురణ కూడా ఇవ్వబడినది. సదరు నోటీసులు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన మొత్తం : **రూ॥ 1,55,05,466/- (అక్షరములా ఒక కోటి యాభై ఐదు లక్షల ఐదు వేల నాలుగు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) తో పాటు 01-02-2024** నుండి చెల్లించు తేదీ వరకు డాక్యుమెంటెడ్ రేట్ వద్ద తదుపరి వడ్డీ మరియు ఆపై ఇతర ఖర్చులను తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది.

ఋణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున గౌరవనీయులైన చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కమ్ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, కడప (Vide CRL MP NO.413 of 2024) ఆదేశాల మేరకు ఋణగ్రహీతలకు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది న్యాయస్థానం నియమించిన అడ్వకేట్ కమీషనర్, పేర్కొన్న చట్టంలోని 9వ నిబంధనతో చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం అతనికి / ఆమెకు అందించబడిన అధికారాల వినియోగించుకుటూ దిగువ పేర్కొనబడిన ఆస్తులను **01 అక్టోబర్ 2024** న దిగువ సంతకందారు స్వాధీనపర్చుకున్నారు.

ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరపకూడదు మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరిపితే మొత్తం **రూ॥ 1,55,05,466/- (అక్షరములా ఒక కోటి యాభై ఐదు లక్షల ఐదు వేల నాలుగు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు ఆపై వడ్డీ కొరకు ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ వారి చార్జీకి లోబడి వుండగలదు.

హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్ (8) నిబంధనలను ఋణగ్రహీతల దృష్టికి తీసుకురావడం జరుగుచున్నది.

**స్థిరాస్తుల వివరములు :**

**ఆస్తి నెం.1 : షేక్ దాదా సాహెబ్, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3818 ఆఫ్ 2016, తేది. 25-07-2016** : కడప జిల్లా, కడప అర్బన్ సబ్ జిల్లా, కడప సిటీ, కడప మున్సిపల్ కార్పొరేషన్, కార్పొరేషన్ డివిజన్ నెం. 16, దేవుని కడప రోడ్డు దగ్గర, డోర్ నెం. 16/520-8-1 కలిగిన ఇల్లు (మున్సిపల్ అసెస్‌మెంట్‌న ఎం. 1013079179), ప్లాట్ నెం.లు 14 మరియు 15లలో ఎ.లు 0.02 సెంట్లు లేదా 0.008 హెక్టార్ల విస్తీర్ణం, కొలతలు తూర్పు నుండి పడమర : 28 లింకులు లేదా 5.60 మీ.లు మరియు ఉత్తరం నుండి దక్షిణం : పడమటి వైపు 72 లింకులు లేదా 14.40 మీ.లు మరియు తూర్పు వైపు 71 లింకులు లేదా 14.29 మీ.లు మొత్తం 96.8 చ.గ.లు : తూర్పు : కరీముల్లా ఖాన్ స్థలము, పడమర : షేక్ దాదా సాహెబ్ యొక్క ప్లాట్ నెం.లు 12 మరియు 13లో గదులు, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : నూరుల్లా స్థలము.

**ఆస్తి నెం. 2 : షేక్ దాదా సాహెబ్, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2429 ఆఫ్ 2001, తేది. 28-04-2021** : కడప జిల్లా, కడప అర్బన్ సబ్ జిల్లా, కడప సిటీ, కడప మున్సిపల్ కార్పొరేషన్, కార్పొరేషన్ డివిజన్ నెం. 16, దేవుని కడప రోడ్డు దగ్గర, డోర్‌నెం. 16/543-4 కలిగిన ఇల్లు పసుపు పాలిషింగ్ యూనిట్, టి సిరీస్‌లో, ప్లాట్ నెం.లు 12 మరియు 13లో ఎ.లు. 0.005 సెంట్లు లేదా 0.020 హెక్టార్ల విస్తీర్ణం కొలతలు తూర్పు నుండి పడమర : 71 లింకులు లేదా 14.43 మీ.లు మరియు ఉత్తరం నుండి దక్షిణం : 70 లింకులు లేదా 14.23 మీ.లు, మొత్తం 242 చ.గ.ల స్థలము. తూర్పు : కె.పి.రామచంద్రారెడ్డి యొక్క కూతురు, ఇండియా యొక్క స్థలము, పడమర : ప్లాట్ నెం. 11లో స్థలము, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : కె.రామచంద్రయ్యా ద్వారా విక్రయించబడిన స్థలము.

**ఆస్తి నెం. 3 : షేక్ దాదా సాహెబ్, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1456 ఆఫ్ 2021, తేది. 16-02-2021** : కడప జిల్లా, కడప అర్బన్ సబ్ జిల్లా, కడప సిటీ, కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో, కార్పొరేషన్ డివిజన్ నెం. 15, బండ్లమిట్ట వీధి, 92.84 చ.గ.ల విస్తీర్ణంతో పాత డోర్ నెం. 15/206, ప్రస్తుత డోర్ నెం. 15/272 కలిగిన ఖాళీ స్థలముతో గ్రౌండ్ ఫ్లోర్ + మొదటి అంతస్తు కలిగిన ఆర్‌సిసి ఇంటి భవనము. తూర్పు : డ్రైనేజ్ కాలువ, పడమర : షేక్ చాన్ బీ ఇతరులకు విక్రయించిన స్థలము, ఉత్తరం : డ్రైనేజ్ కాలువ మరియు బడేసాబ్ ఇల్లు, దక్షిణం : రోడ్ **స్థలము యొక్క కొలతలు** : తూర్పు నుండి పడమర ఇరువైపులా : 12.8 అడుగులు లేదా 3.90 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం ఇరువైపులా 66 అడుగులు లేదా 20.12 మీ.లు, మొత్తం 92.84. **గ్రౌండ్ ఫ్లోర్ యొక్క కొలతలు** : తూర్పు నుండి పడమర ఇరువైపులా : 12.8 అడుగులు లేదా 3.90 మీ.లు, ఉత్తరం నుండి దక్షిణం ఇరువైపులా 66 అడుగులు లేదా 20.12 మీ.లు మొత్తం 836 చ.అ.లు **మొదటి అంతస్తు యొక్క కొలతలు** : తూర్పు నుండి పడమర ఇరువైపులా : 12.8 అడుగులు లేదా 3.90 మీ.లు, ఉత్తరం నుండి దక్షిణం ఇరువైపులా 66 అడుగులు లేదా 20.12 మీ.లు మొత్తం 836 చ.అ.లు

తేది. 01-10-2024 | అధీకృత అధికారి
ప్రదేశం : కడప | ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

## అనుమానస్పదస్థితిలో మహిళ మృతి

మదనపల్లె, అక్టోబర్ 5 ప్రభాతవార్త :


మృతిచెందిన సునీత

అనుమానస్పదస్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన మదనపల్లెలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అనుమానస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా సిఐ కళావెంకటరమణ తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె రూరల్ మండలం తట్టివారిపల్లె సమీపంలోని బిఎన్.రెడ్డి కాలనీకి చెందిన సునీత (45) ఒంటరిగా నివాసం వుంది. సునీతకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. వీరి బెంగళూరులో వుండగా, భర్తను వదిలేసిన సునీత ఒంటరిగా నివాసం వుంది. మూడురోజులుగా సునీత ఎవరికి కనపడకపోవటంతో పాటు, శనివారం ఉదయం ఆ ఇంట్లో నుంచి దుర్వాసన రావటం గమనించిన స్థానికులు తాలుకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సిఐ ఆదేశాల మేరకు ఎస్ఐ, సిబ్బంది సంఘటనా స్థలంకు చేరుకుని ఇంటిని పరిశీలించగా, సునీత మృతదేహం నేలపై పడివుంది. ఈమె మూడు రోజుల క్రితం మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. భర్తను వదిలేసిన ఈమె గత కొంతకాలంగా మామ వరుస అయ్యే లక్షణ్‌తో వివాహేతర సంబంధం కల్గివున్నట్లు తెలిసింది. దీంతో ఆతనే హత్యచేసి వుండవచ్చని సునీత కుమార్తె మానస పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. మృతదేహాను శవపరీక్ష నిమిత్తం జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

## కొండ్రెడ్డి అరెస్ట్‌తో పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన


స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న కొండ్రెడ్డి అనుచరులు

మదనపల్లె, అక్టోబర్ 5 ప్రభాతవార్త :

విధులకు అంటకం కల్పించాడంటూ తంబళ్లపల్లె తహశీల్దార్ ఫిర్యాదు మేరకు తంబళ్లపల్లె టిడిపి నాయకుడు కొండ్రెడ్డిని అరెస్ట్ చేసి మదనపల్లె రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కొండ్రెడ్డి అనుచరులు పెద్దఎత్తున్న పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని పెద్ద ఎత్తున్న ఆందోళన చేపట్టారు. తమ నాయకుడిని వెంటనే విడుదల చేయాలంటూ స్టేషన్ ఎదుట పెట్రోల్‌బాటిలతో ధర్నా నిర్వహించారు. వారి ఆందోళనతో ఉద్రిక్తతంగా మారటంతో రెండవ పట్టణ సిఐ కొండ్రెడ్డిని తిరిగి తంబళ్లపల్లె పోలీస్‌స్టేషన్‌కు పంపేశారు. దీంతో ఆయన అనుచరులు తంబళ్లపల్లికి వెళ్లిపోయారు.

## ప్రతి శనివారం అన్నదానం



చక్రాయపేట,అక్టోబర్ 5 ,ప్రభాతవార్త:

దశరథ మహారాజు స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అన్నదానం కడప జిల్లా చక్రాయపేట మండల రాయచోటి వేంపల్లి మెయిన్ రోడ్డు దేవరగుట్టపల్లి నాగులగుట్టపల్లి మధ్యలో త్రేత యుగంలో వెలసిన భగవంతుడైన శ్రీ రామ చంద్రుని తల్లిదండ్రులు కౌసల్య,సుమిత్ర,కైకేయి శ్రీ దశరథ మహారాజు దేవస్థానం నందు అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి శనివారం అన్నదానం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి స్వామివారి అన్న ప్రసాదం దాత రాయచోటి కాకులారం సురేష్ కుమార్ రెడ్డి వారి సతీమణి దివ్యవాణి ఆలయ ధర్మకర్త రామసుబ్బయ్య మాజీ సర్పంచ్ సుబ్బరామయ్య మరియు భక్తులందరూ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని దశరథ మహా రాజు స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్నవి.

## సామాజిక తనిఖీల్లో రూ.1.82లక్షలు రికవరీ



రామాపురం, అక్టోబరు 5, ప్రభాతవార్త:

మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పథకం పనులకు సామాజిక తనిఖీ నిర్వహించగా రూ.1.82లక్షలు రికరీ గుర్తించినట్లు ఎస్ఆర్‌పీ సుబ్బారావు అన్నారు. శనివారం ఆయన మండలంలోని స్థానిక ఉపాధి హామీ పథక కార్యాలయం ఆవరణలో 13 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఓపెన్ ఫోరం ఏపీడీ ప్రతాప్ ఎస్‌టీఎం లోకేశ్వరమ్మ, విజిలెన్స్ అధికారి సుధాకర్‌లతో కలిసి ఆయన ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ సంవత్సర కాలం నుంచి మొత్తం ఉపాధి హామీ పథకం కింద 2293 పనులకు గాను రూ.11.95 కోట్లు పనులకు కూలీలకు గాను మెటీరియల్ కింద రూ.20.74కోట్లు, పంచాయతీ రాజ్ కింద 38 పనులకు గాను రూ.4724 కూలీలకు మెటీరియల్ కింద 15.25కోట్లు పండ్ల తోటల పశువుల షెడ్లు, కుంటలు ఫారం పాండ్‌లు డక్‌అవుట్ గుంతల పంట కాలువల కందకాలు పీఆర్ సంబంధించి 38 పనులకు మొత్తం కలిపి 2331 పనులకు గాను రూ.15.55కోట్లు సామాజిక తనిఖీ నిర్వహించగా అందులో 13 గ్రామ పంచాయతీలకు గాను 1.82లక్షలు రికవరీ గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా, డీఆర్పీలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో భాస్కర్ బాబు

అట్లూరు,అక్టోబర్ 5,ప్రభాతవార్త:



అట్లూరు మండల ఎంపీడీవో గా నూతన బాధ్యతలు తీసుకున్న భాస్కర్ బాబు అట్లూరు మండలంలో ఎంపీడీవో కార్యాలయ సూపరెంటెంట్ గా విధులు నిర్వహిస్తుండగా మండల ఇంచార్జ్(ఎఫ్ఏసి)ఎంపీడీవో గా శనివారం నాడు బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ఎటువంటి సమస్యలు నైనా సత్వరమే పరిష్కరిస్తామని మండలంలోని ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని ఆయన అన్నారు.ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో సుజాతమ్మ అన్నమయ్య జిల్లా నందలూరు మండలానికి బదిలీపై వెళ్లారు.

## నారా లోకేష్‌ను కలిసిన జగన్ రాజు

రాజంపేట అర్బన్, అక్టోబర్ 05, ప్రభాతవార్త:

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ పార్టీ రేడర్‌కు అండగా నిలుస్తూ, పార్టీని బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్ మోహన్‌రాజును జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో నారా లోకేష్‌ను శనివారం జగన్ మోహన్ రాజు మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ సంధర్భంగా రాజంపేట పార్లమెంట్ పరిధిలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై మంత్రి నారా లోకేష్ బాబు చమర్తితో చర్చించి వారికి పలు సూచనలు చేశారు.

## ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన రెడ్డెయ్య

లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 05, ప్రభాతవార్త :



లక్కిరెడ్డిపల్లె మండల ఎంపిడిఓగా జి. రెడ్డెయ్య శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆయన రాకను కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం, బుకే అందిస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఎంపిడిఓ రెడ్డెయ్యను ప్రజా ప్రతినిధులు అసెంబ్లీ షఫీ నాయక్, కె. వెంకట్రామరాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ విధులలో పారదర్శకంగా పని చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకతవకలు జరిగినా తక్షణమే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామరాజు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, టిడిపి నాయకులు కావలి ఆంజినేయులు, మల్లీ, రవీంద్ర, యోగాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

ముద్దనూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ పై వెళుతున్న ఒక యువకునికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కొండాపురం మండలం లావనూరు గ్రామానికి చెందిన 24 సంవత్సరాల నాగేశ్వర్ రెడ్డి శనివారం నాడు ముద్దనూరుకు పని నిమిత్తం వచ్చి లావనూరుకి తిరిగి వెళుతుండగా యామవరం గ్రామ సమీపమున గాలేరు నగరి కాలువ పైన తాడిపత్రి హైవే రోడ్డు పైన కంకర్ వేయడంతో బైక్ అదుపు తప్పి పడిపోయాడు. ఇతను కొండాపురంలో రైల్వేలో జాబ్ చేస్తున్నాడని, బలమైన గాయాలు తగిలాయని, ఎడమ కాలు ఎడమ చేయి విరిగి తీవ్ర రక్త గాయాలతో స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా ముద్దనూరు 108 సిబ్బంది ఇఎంటీ మహేష్, పైలెట్ సుబ్రమణ్యంలు ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించినట్లు తెలిపారు.

## హౌసింగ్ సిబ్బందితో సమావేశం



ముద్దనూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త:

ముద్దనూరు టౌన్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ సిబ్బందితో శనివారం నాడు సమావేశం ఏర్పాటుచేసిన ఎండీఓ ముకుంద రెడ్డి మాట్లాడుతూ ముద్దనూరు మండలంలో వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న గృహాలను త్వరగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ గృహ లబ్దిదారులకు అవగాహణ కలిగించి ఇళ్లను పూర్తి చేసేలా చూడాలని గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను దశల వారీగా చెల్లిస్తామని తెలిపారు. గృహ నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవికుమార్, పరిపాలన అధికారి అరుంధతి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్నదానం



ప్రొద్దుటూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణంలో గత రెండు సంవత్సరాలుగా టిడిపి బీసీ నాయకులు శ్రీ కృష్ణాలయ యాదవ్ సేవా సమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంఅ శనివారం స్థానిక మైదుకూరు రోడ్డు అన్వర్ హాల్ ఎదురుగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 1000మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పట్టణంలోని పాదాచారులు, నిరాశ్రయులు, ప్రయాణీకులకు ఈ అన్నదాన కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున నిర్వహించే ఈ అన్నదాన కార్యక్రమం పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, సీతంపల్లి రమణ, బోడెం ప్రసాద్, బంగి శివ, నల్లం రవిశంకర్, రామయ్య గౌడ్, జయచంద్ర, నాయిబ్రాహ్మణ సంఘం శ్రీనిఆవసులు, బిసి నాయకులు రామచంద్ర రాజు, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత మసీదులకు పరికరాలు వితరణ

పీలేరు, అక్టోబరు 05 ప్రభాతవార్తః

విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లోని మసీదులకు పీలేరు ముస్లీం జమాత్ కమిటీ ఆధ్వర్యంలో పరికరాలను శనివారం వితరణగా అందజేశారు. వరదల కారణంగా విజయవాడలోని పలు ప్రాంతాలు నీట మునగడం, ఆస్తులు ధ్వంసం కావడం అందరికి తెలిసిందే. వరదల కారణంగా మసీదులు, వాటిలోని పరికరాలు కూడా పూర్తిగా పాడైపోయాయని తెలుసుకున్న పీలేరు ముస్లీం జమాత్ కమిటీ ఆమసీదులకు ఇతోదికంగా సాయపడేందుకు నడుం బిగించింది. గత నెలలో పట్టణంలోని అన్ని మసీదులలో రూ.లక్ష విరాళాల రూపంలో సేకరించింది. సేకరించిన మొత్తంతో పీలేరు ముస్లీం జమాత్‌కు చెందిన కమిటీ సభ్యులు శుక్రవారం ఉదయం విజయవాడకు చేరుకుని కంద్రిగ ప్రాంతంలోని మస్జీద్-ఏ- ఇమామ్‌కు ఒక మైక్ సెట్, ఆంప్లిఫైర్, రాజునగర్‌లోని మసీదుకు ఇన్వర్టర్, బ్యాటరీ, సుందయ్య నగర్‌లోని మస్జీద్ ఏ నూర్ మహమ్మదీయాకు కూలింగ్ వాటర్ ఫిల్టర్, వాంబే కాలనీలోని మస్జీద్ ఏ ఆశ్రారీకి వాటర్ ఫిల్టర్, దేవీ నగర్‌లోని మస్జీద్ ఏ బిలాల్ కు ఆంప్లిఫైర్, పిఅండ్ టి కాలనీలోని మస్జీద్ ఏ బిలాల్‌కు ఒక హెచ్‌పి మోటార్ వితరణగా అందజేశారు. పీలేరు ముస్లీం బమాత్ కమిటీ వితరణకు విజయవాడలోని పలువురు ఇమాములు, ముతవల్లీలు అభినందించారు. విజయవాడ వెళ్లి పరికరాలను వితరణగా అందించి వచ్చిన కమిటీ సభ్యులైన ఇందాదుల్లా, అబ్దుల్ మాలిక్, సయ్యద్ యూసఫ్‌లను స్థానిక జామియా మసీదులో పలువురు అభినందించారు. ఈసందర్భంగా పీలేరు జామియా మసీదు ముతవల్లీ అల్లావుద్దీన్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ముస్లీంల తరఫున విరాళాలు సేకరించి విజయవాడలోని మసీదులకు కావాల్సిన పరికరాలను అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ముతవల్లీలు, రియాజుల్లా, రియాజ్, నవాబ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.




## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

11వ అదనపు జిల్లా జడ్జి మహేష్




పీలేరు, అక్టోబరు 05 ప్రభాతవార్తః

క్షేత్రస్థాయిలో మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పీలేరు 11వ అదనపు జిల్లా జడ్జి మహేష్ తెలిపారు. శనివారం మండలంలోని తలపుల సచివాలయంలో జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ సంయుక్తంగా విధాన్ సే సమాధాన్ లో భాగంగా మహిళ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళలు చట్టాలు పట్ల అవగాహన కలిగి ఆత్మ స్థైర్యంతో తమను తాము రక్షించుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాధులు పూజారి యల్లయ్య, రాణి పాల్గొని వివిధ మహిళా చట్టాలపై స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి హాజరైన మహిళలందరికి మండల న్యాయసేవా సంస్థ ద్వారా భోజన ఏర్పాట్లు చేసి న్యాయసేవ ప్రాధికార సంస్థ జూట్ బ్యాగుతో కూడిన కిట్లును పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వెలుగు సంఘాలు, ఐసీడీఎస్ సిబ్బంది, తలపుల గ్రామ ప్రజలు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ - స్వేచ్ఛ కార్యక్రమం



పీలేరు, అక్టోబరు 05 ప్రభాతవార్తః

కార్మికశాఖ కమిషనర్ ఆంధ్రప్రదేశ్ విజయవాడ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసు, స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబరు 05 నుంచి 11వ తేదీ వరకు ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహించబడుచున్నది. అందులో భాగంగా శనివారం పీలేరు, కేవి.పల్లె మండలాల్లో నిర్వహించడమైంది. బాల కార్మికులు, వెట్టి చాకిరిలో ఉంటే ఎవరైనా కార్మికులు ఉంటే వారికి విముక్తి కల్పించడం, ఈఆపరేషన్‌లో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఆనందబాబు, పోలీసు స్టేషన్ ఏఎస్సై హేమసుందర్ , సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ సిబ్బంది గ్రేట్ విజన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు జీవియస్.బాబు తదితరులు పాల్గొని షాపుల యజమానులకు బాల కార్మిక చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం వారిచేత పనిచేయించడం నేరమని చట్ట ప్రకారం శిక్షార్హులని అందరికి అవగాహన కల్పించారు. కేవి.పల్లె మండలంలో ఏఎస్సై లక్ష్మీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు ఎర్రచందనం దుంగలు స్వాధీనం



పీలేరు, అక్టోబరు 05 ప్రభాతవార్తః

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక సీఐ యుగంధర్, తమ సిబ్బందితో కలిసి శనివారం ఉదయం పీలేరు మండలం కావలిపల్లె పంచాయతీలోని పొంతల చెరువు క్రాస్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా రాయచోటి వైపు నుంచి ఇన్నోవా వాహనం అతివేగంగా వస్తుండగా ఆపుటకు ప్రయత్నించగా సదరు వాహన డ్రైవర్, వాహనం ఆపకుండా పొంతలచెరువు క్రాస్ సమీపంలోని చెరువు కట్టపైన వాహనాన్ని ఆపి అందులో నుంచి డ్రైవరు దూకి పారిపోగా మరొక వ్యక్తి పారిపోతూ అండగా అతనిని పట్టుకుని అతని వద్ద నాలుగు ఎర్రచందనం దుంగలు, ఇన్నోవా వాహనం, ఒక సెల్‌ఫోను, నగదు రూ.1500, మొత్తం రూ.12,13,000 విలువ చేయు వాటిని స్వాధీనం చేసుకుని పట్టుబడిన ముద్దాయి అప్పస్వామిని రిమాండు నిమిత్తం కోర్టు నందు హాజరుపరచడమైందన్నారు. పారిపోయిన డ్రైవర్, మిగిలిన కూలీలను త్వరలో పట్టుకుని రిమాండుకు పంపుతామని తెలిపారు.

## హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పట్ల ప్రజలకు అవగాహన



పీలేరు, అక్టోబరు 05 ప్రభాతవార్తః

సమాజంలో హెచ్‌ఐవి, ఎయిడ్స్ పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని కోర్ స్వచ్ఛంద సంస్థ ప్రతిని ధులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొ సైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్, కోర్ వలంటరీ ఆర్గనైజేషన్ సహకారంతో శనివారం పీలేరు ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో మీకు తెలుసా? అనే పేరుతో హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు హెచ్‌ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ పట్ల వివక్ష చూపవద్దని, వారు ప్రశాంతంగా జీవించడానికి సహకరించాలని తెలియజేశారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో హెచ్‌ఐవి ఎయిడ్స్ ప్రివెన్షన్ యాక్టు 2017 అలాగే హెచ్‌ఐవి, ఎయిడ్స్ గురించి మరిన్ని వివరాలకు 1097 నెంబరుకు కాల్ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఔట్‌రీచ్ వర్కర్లు రాజమ్మ, షర్మిల, రెడ్డిరాణి తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్రపై రాజకీయ వేధింపులు మానుకోవాలి

పీలేరు, అక్టోబరు 05 ప్రభాతవార్తః

తిమ్మాపురం గ్రామ సంఘమిత్ర పై రాజకీయ ఒత్తిళ్లు మానుకోవాలని వీవో మీటింగ్ జరిగే విధంగా చూడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో మాట్లాడుతూ గడచిన ఐదు నెలలుగా వీవో మీటింగ్ జరగకపోవడంతో సామాన్య గ్రూపు సభ్యులు చాలా ఇబ్బందులు పడడంతోపాటు గ్రామ సంఘాలు రికార్డులు రాసుకునే అవకాశం లేకపోవడం చాలా బాధాకరమన్నారు. వీవో , శ్రీనిధి, అప్పులు రిటర్ను చేసుకోవాలన్నా ఎవరైనా గ్రూపు సభ్యులు వారి అవసరాలకు రుణాలు పొందాలన్నా చాలా ఇబ్బందులు పడుతున్నారు. సీఎం చంద్రబాబునాయుడు గారు డ్వాక్రా సంఘాల అభివద్ధి కోసం మహిళలు స్వయం ఉపాధి కోసం సంఘాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఆయన ఆశయాలకు తూట్లు పొడిచే విధంగా కొంతమంది ప్రవర్తించడం శోచనీయమన్నారు. ఏగ్రూపులోనైనా అవకతవకలు జరిగి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈవిషయంపై సోమవారం జిల్లా కలెక్టర్ గారికి వివిధ గ్రూపు సభ్యులతో పాటు మా అనుబంధ సంఘమైన ఏఐటీయూసీ కార్మిక సంఘం కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## రోడ్డుకు అడ్డంగా కంప


ప్రమాదంలో గాయపడిన దృశ్యం

పెద్దమండ్యం అక్టోబర్ 5 ప్రభాతవార్త

పెద్దమంవద్యం నుండి మోడల్‌పాఠశాలకు వెళ్ళేదారిలో రోడ్డుకు ఇరువైపుల కంప అడ్డంగా పెరిగి రాకపోకలకు అంతరాయం కలిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అవైపున్నపల్లెల ప్రజలు పలు మార్లు సర్పంచ్ బాషాదృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనంలేదని వాపోయారు. శనివారం ఉదయం ఆటో ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలుకాగా, కాలు విరిగినట్లు సమాచారం. దీంతో108లో మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు. వడ్డెపల్లెకు చెందిన గ్రామస్తులు సర్పంచ్ ఉండీ ప్రయోజనం లేదని ఏ సమస్యలు పటి ంచుకోవడం లేదని మండిపడ్డారు. చేసేది లేక మండల అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ రోడ్డులో మోడల్‌స్కూల్ ఉన్నందున ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గాలివీడు ఎంపీడీఓగా జవహర్‌బాబు

గాలివీడు, అక్టోబర్ 5(ప్రభాతవార్త):



నూతన ఎంపీడీగా జవహర్‌బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. సిద్ధవటంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాసులు లింగాల ఎంపీడీఓగా బదిలీపై వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## బాల్యవివాహాలను అరికట్టాలి- జడ్జి ఫైజున్నీసా



గాలివీడు, అక్టోబర్ 5(ప్రభాతవార్త):

బాల్యవివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని లక్కిరెడ్డిపల్లె ఫస్ట్ క్లాస్ కోర్టు జడ్జి షేక్ ఫైజున్నీసా పేర్కొన్నారు. శనివారం విధాన్ సే సమాధాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళా న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన, బాలికలపై లైంగిక వేధింపులు, చిన్నారుల అక్రమ రవాణా, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పేదరికం, నిరక్షరాస్యత వంటివి బాల్యవివాహాలకు ప్రధాన కారణమన్నారు. బాల్యవివాహాలను గుర్తిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. తద్వారా అందుకు బాధ్యులైన వారందరిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సిద్ధయ్య, చెన్నకృష్ణయ్య, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## పర్సనాలిటీ డెవలప్మెంట్‌కు సెమినార్లు ఉపయోగకరం


సెమినార్‌ను ప్రారంభిస్తున్న అతిథిదులు

మదనపల్లె, అక్టోబర్ 5 ప్రభాతవార్త :

సెమినార్లు నిర్వహించటం వల్ల విద్యార్థుల్లో స్టేజ్‌ఫియర్ పోయి పర్సనాలిటీ డెవలప్మెంట్ అవుతుందని అనంతపురం జెఎన్‌టియూ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ తెలిపారు. శనివారం మదనపల్లె ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో స్టూడెంట్ చాఫర్ట్ ఇనాగ్యూరేషన్ సెమినార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంనుంచే వివిధ టెక్నికల్ కార్యక్రమాల్లో పాల్గొనటం మంచిదన్నారు. వీటి వల్ల వివిధ బాషాల్లో పాండిత్యం పొందే అవకాశం వుందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ కెరీర్ డెవలమ్మెంట్‌కు సెమినార్లు ఎంతో ఉపయోగకరం అన్నారు. ప్రొఫేషనల్, టెక్నికల్‌గా విద్యార్థులు అభివృద్ధి చెందే విధంగా మోటివేషన్ ఇవ్వటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌బాబు, అధ్యాపకులు శివశంకర్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టమోటా బోర్డు, కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటు చేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న రామిశెట్టి వెంకయ్య

మదనపల్లె, అక్టోబర్ 5 ప్రభాతవార్త :

మదనపల్లెలో టమోటా బోర్డును, కోల్డ్‌స్టోరేజ్‌ను ఏర్పాటు చేసి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు రామిశెట్టి వెంకయ్య డిమాండ్ చేశారు. శనివారం మామిడి మండిలో ఏఐకేఎంఎస్ జిల్లా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ టమోటాకు సీజన్‌తో సంబంధం లేకుండా రూ.20ల గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ప్రస్థుత టమోటా ధరలు బాగా వున్నాయని, పంట ఎక్కువైతే ధరలు లేక రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం రైతులకు మూడు నల్లచట్టాలు తెచ్చారని, వాటిని రద్దు చేయాలని రైతులు పెద్దఎత్తున్న ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోలన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సురేంద్రనాథ్ మాట్లాడుతూ రైతుల సమస్యలతో పాటు గ్రామాల సమస్యల కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఉమాపతినాయుడు, ఆంజనేయులు, నారాయణ, నాగప్ప, వెంకటస్వామి, రామకృష్ణ, నారాయణ పాల్గొన్నారు.

## 7న వీరశైవ సాహిత్యం - సామాజిక దృక్పథం పుస్తకావిస్కరణ సభ

వైవీయూ, అక్టోబర్ 05, ప్రభాతవార్త:

యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థ సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ సత్తెనపెల్లి బాబు రచించిన వీరశైవ సాహిత్యం - సామాజిక దృక్పథం పుస్తకావిష్కరణ సభను 7వ తేది ఉదయం 10 గంటలకు బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి. పార్వతి పేర్కొన్నారు. ముఖ్య అతిథి, ఆవిష్కర్తగా వైవీయూ వీసీ ఆచార్య కె. కృష్ణారెడ్డి, విశిష్ట అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య తప్పెట రామప్రసాదరెడ్డి, పీజీ కళశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య పుత్తా పద్మ, పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి రానున్నారని తెలిపారు. సభాధ్యక్షులుగా సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి. పార్వతి వ్యవహరించే ఈ కార్యక్రమంలో కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపూరి గోపాలకృష్ణా శాస్త్రి పుస్తక సమీక్ష చేస్తారన్నారు. సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి సభా సమన్వయం చేస్తారన్నారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామికి ఆభరణాలు బహూకరణ



**గాలివీడు, అక్టోబర్ 5(ప్రభాతవార్త):**
మండల కేంద్రంలోని స్థానిక పెద్దూరు శ్రీ వేంకటేశ్వరస్వామికి దాతలు గీదర ధర్మారెడ్డి కుటుంబసభ్యులు, అమరావతి ఉదయ్‌కుమార్ కుటుంబసభ్యులు పంచలోహ ఆభరణాలను బహూకరించారు. శనివారం దాతలు ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో అర్చకులు ఆనంద్ ఆచార్యుల చేత స్వామి వారికి మకరతోరణం, కిరీటం, శంకుచక్రాలు, కర్ణాభరణాలు, హస్తాలు, పాదాలు, స్వామి వారికి శాస్త్రోక్తంగా అలంకరించారు. అనంతరం దేవాదాయ శాఖ ఈఓ కొండారెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రతే ్యక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆల య కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీవారి ఆలయ అభివృద్ధిలో దాతలు అంది స్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కుటాల రామాం జులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు

**మదనపల్లె, అక్టోబర్ 5 ప్రభాతవార్త :**
నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు చౌడేశ్వరి అమ్మవారు కనక దుర్గ అలంకరణలో దర్శనం ఇచ్చింది. భక్తులు పెద్దఎత్తున్న ఆలయంకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృషకు పాత్రులైయ్యారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఇస్రో స్పేస్ వీక్

**కడప, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**
కందుల విద్యా సంస్థలు కెయస్ఆర్ఎం మరియు ఇస్రో సంయుక్తంగా వరల్డ్ స్పేస్ వీక్ 2024 "స్పేస్ అండ్ వెదర్ చేంజ్" అనే థీమ్‌తో 7-9 అక్టోబర్ జరుగుతుందని ప్రిన్సిపాల్ వివిఎస్ మూర్తి తెలిపారు. ఈ సంధర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్, ఎలక్యూషన్, ఎస్సే రైటింగ్, షార్ట్ ఫిల్మ్, సైన్స్ మోడల్, స్టూడెంట్స్ ఫస్ట్ క్లాస్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అందరూ పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని సంకల్పంతో కల్చరల్ క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ వీర శంకర్ మరియు కాలేజ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సురేష్ బాబు గారు 6వ తేది ఆదివారం సాయంత్రం 4 నుంచి 6గంటల వరకు కోటిరెడ్డి సర్కిల్ నుంచి కొత్త బస్టాండ్ సెంటర్ వంకు స్పేస్ వీక్ సెలబ్రేషన్స్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు జీ.రమేష్ బాబు, డిప్యూటి డైరెక్టర్, షార్ డైరెక్టర్, ఇలాంటి ఎగ్జిబిషన్ వల్ల స్పేస్ వీక్ పిల్లలని సృజనాత్మక ఆరోచణలను ప్రభావితం చేస్తాయి అని, వారి ఆలోచనా విధానం పరిశోధనల వైపు అడుగులు ముందుకు సాగుతూ వస్తుందని కందుల విద్యాసంస్థల ఎండీ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్ ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, భోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జ్ఞాపికలు అందజేసిన ఎమ్మెల్యే



**పీలేరు, అక్టోబరు 05 ప్రభాతవార్తః**
నియోజకవర్గంలోని కలికిరి ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలికిరి పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేసిన తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గ అపుస్మా గౌరవాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ అద్యక్షులు శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉందని ఆయన పేర్కొన్నారు. కలికిరి పట్టణంలోని జేఎన్‌టీయూ, పాలిటెక్నిక్, మహిళా డిగ్రీ కళాశాలలు ఏర్పాటుచేసి విద్యార్థుల భవిష్యత్తుకు నల్లారి కుటుంబం కట్టుబడి ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాదరెడ్డి, వీఆర్ రెడ్డి, రఘునాధరెడ్డి, వెంకటరమణారెడ్డి, రవీంద్రనాదరెడ్డి జనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వారికి విశేష పూజలు

**బద్వేలు అర్బన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**
దసరా మహోత్సవాన్ని పురస్కరించుకునిపట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి అభిషేకం, కుంకుమార్చనతో పాటు వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా వల్లంకొండు శివకుమార్, మాలేపాటి సునీల్‌కుమార్, చంద్రమోహన్, సల్లగొలుసుల రమణమ్మ, విజితా కుమారి, మాలేపాటి సునీల్‌కుమార్, మెంటా వెంకట నాగేశ్వరరావుతో పాటు ఆవోపా కమిటి సెక్రటరీ సివి.నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామి వారిని పలువురు భక్తులు, భక్తి, శ్రద్దలతో స్వామివారినిదర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆలయనిర్వాహకులు వి.వి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.





# అవకాశాలను వినియోగించి ఉన్నత స్థానాలు పొందండి

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**
విద్యార్థులు అభ్యసిస్తున్న కళాశాలలలోని ఉన్నత విద్యా ప్రమాణాలు గుర్తించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు పొందేలా తీర్చిదిద్దుకోవాలని యోగివేమన యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ కే.కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సంధర్భంగా వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఉన్నత విద్యా ప్రమాణాలు గుర్తుంచుకొని విద్యార్థిని, విద్యార్థులు మంచి అవకాశాలను వినియోగించుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకోవాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కరికి గురువు ఎన్నో విద్యా బుద్దులు చెప్పి తీర్చిదిద్దుతారన్నారు. కానీ రాబోయే రోజుల్లో ఉపాధ్యాయ వృతి తీసుకునే వారి సంఖ్య తగ్గిపోయఇందని రాబోయే తరాలను తయారు చేసే శక్తి ఒక్క ఉపాధ్యాయునికే ఉంటుందని కావున ఉపాధ్యాయ వృత్తి కూడ విద్యార్థిని, విద్యార్థులు వారి యొక్క విద్యాభ్యాసం తర్వాత తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ విద్యార్థిని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కళాశాల ప్రతి సంవత్సరం విద్యా ప్రమాణాలను మెరుగుపరుచుకుంటూ ఉందని ఆయన తెలియజేశారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన అతిధులకు శాలువాతో సన్మానించారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మా కళాశాలకు వచ్చి మా విద్యార్థిని, విద్యార్థులకు మంచి సలహాలు సూచనలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ పర్లపాడు గౌరీశంకర్, ప్రిన్సిపాల్ ముస్తఫా, రామ్మోహన్, అజ్రా, రెడ్డమ్మ, మౌనయ్య, సలీం, పృద్వినారాయణ,విద్యార్థులు పాల్గొన్నారు.




## కన్నుల పండవుగా లక్ష్మినరసింహ స్వామికి ప్రత్యేక పూజలు





**బద్వేలు, అక్టోబర్ 5 ప్రభాతవార్త :**
నియోజక వర్గంలో వల్లెరవారిపల్లె వెలసిన స్వయంభు లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో ఆశ్వీయుజ మాసం మొదటి శనివారం మరియు స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి 18 రకాల సుమారు 300 కేజీల కూరగాయలతో శాకంబరి అలంకారంలో భక్తుల దర్శనం ఇచ్చారు. భక్తులు మాట్లాడుతూ స్వామివారిని ప్రతి శనివారం పలురకాల అలంకారణలతో ఆకర్షణీయంగా అలంకరించడం జరుగుతుందని తెలిపారు. శనివారం నాటి అలంకరణకు బద్వేలు ఆర్టీసీ డీఎం శ్రీనివాసులు సహాయ సహకారాలు అందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్కల రామయ్య, సతీమణి వెంకటమ్మ, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన స్వామి వారు





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త :**
పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో శనివారం ఆలయ కమిటి ధర్మకర్త ప్రొద్దుటూరు కిశోర్ కుమార్, అధ్యక్షులు దేవతి సురేంద్ర, సెక్రటరీ ఇమ్మడిశెట్టి సత్యనారాయణల ఆధ్వర్యంలో వేదపండితులు ఓరుగంటి సీతారామశాస్త్రి, ప్రసాద్(అప్పి) తో పాటు మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకం, సహస్రనామార్చనతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. శాశ్వత ఉభయదాతలు కీ.శే. దేవతి నరసింహులు, సతీమణి దేవతి పిచ్చమ్మ గారి కుమార్తె అల్లుడు జూటూరు నాగభూషణం, మరియు తుమ్మల పెంట వెంకట సురేష్, సతీమణి సునీత కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీలు చిప్పగిరి ఆంజనేయులు, దేవతి సుధాకర్, ట్రెజరర్ దేవతి మల్లికార్జున, వైస్ ప్రెసిడెంట్లు ఓబుళశెట్టి చిన్న సుబ్బరాయుడు, తిరువీధి లక్ష్మణరావు, వడ్లపూటి నాగభూషణం, యువజన సంఘం అధ్యక్షులు చిన్న సత్యనారాయణ, వైస్ ప్రసిడెంట్ సాయి కార్తీక్, గౌరవాధ్యక్షులు పత్తి సాయి పవన్, అడ్వయిజర్ మిట్టా సాయికుమార్, కొప్పరపు తరుణ్, ట్రెజరర్ ఓరుగంటి సాహస్ మిత్రతో పాటు పలువురు కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన మహాలక్ష్మి దేవి





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త :**
దసరా ఉత్సవాలలో భాగంగా మహాలక్ష్మిదేవి ఆలయంలో శనివారం ఆలయ కమిటి అధ్యక్షులు పివిఎన్. ప్రసాద్, సెక్రటరి కొలిశెట్టి రమేష్, ట్రెజరర్ చీదళ్ల వెంకటసుబ్బయ్యలతో పాటు పలువురు కమిటి సభ్యులు ఆధ్వర్యంలో మహాలక్ష్మిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం శ్రీ గజలక్ష్మిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పగలు ఉభయదాతలుగా కీ.శే.కొలపర్తి క్రిష్ణయ్య గుప్తా,కుమారుడు బద్రి నారాయణ కుటుంబ సభ్యులు, సముద్రాల సుబ్బారావుతో పాటు పలువురు ఉభయదారులకు ఆలయకమిటి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పత్తి శ్రీనివాసులు, తుమ్మలపెంట సుధాకర్, జూటూరు రవి, మాలేపాటి వెంకటసుబ్బయ్య(బీమా), కొలిశెట్టి శివప్రసాద్, మాలేపాటి సురేష్ బాబు, సురేష్, తుమ్మలపెంట సురేష్‌బాబు, కోటా శ్రీధర్, మధు,పుల్లయ్య, వల్లంకొండు నాగరాజు, తులసి సుమంత్, కొలపర్తి హేమంత్‌గుప్తా తోపాటు పత్తి రమాదేవి, కొలిశెట్టి రుక్మిణి,అనురాధా పలువురు మహిళలు పాల్గొన్నారు.



దత్తమందిరంలో

గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు




ప్రొద్దుటూరు శ్రీ రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం

శాఖా పరమైన దర్యాప్తు లేనపుడు

## పెన్షన్ నిలిపివేత సరికాదు

(తేల్చి చెప్పిన ముంబై హైకోర్టు) (పదవీ విరమణకు ముందు)

**బద్వేలు లీగల్, అక్టోబరు 05 ప్రభాతవార్త :**
ఒక ఉద్యోగిని సూపర్ న్యూమరరీ పోస్ట్‌లో నియమించనప్పుడు అతని రిటైర్మెంటు ప్రయోజనాలను నిలిపివేయడం అర్థ రహితమని ముంబై హైకోర్టు స్పష్టం చేసింది (నరేంద్ర కె.కుంబరే వర్సెస్ ది యూనియన్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్) డబ్ల్యుపి నెం.2538/2021 కేసులో హైకోర్టు ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. ఈ కేసులో పిటీషనర్ ఎస్.టి. రిజర్వేషన్ క్రింద 1985 లో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్సు కంపెనీలో టైపిస్ట్‌గా ఉద్యోగం పొంది ఎప్పటికప్పుడు పదోన్నతులు పొందుతూ 2021 జూన్ నెలాఖరు నాటికి డిప్యూటీ మేనేజర్ స్కేల్-2 గా రిటైర్మెంటు అయ్యారు. అయితే అదే రోజు కంపెనీ ఆయనకు కుల ధృవీకరణకు సంబంధించి చెల్లుబాటు పత్రాలను తనిఖీ కోసం పంపనందుకు ఎందుకు చర్య తీసుకోరాదో తెలపాల్సిందిగా ఓ నోటీసులో కోరింది. కుల ధృవీకరణ చెల్లుబాటు పత్రం సమర్పించక పోవడం దుష్ప్రవర్తన క్రిందికి వస్తుందని, కాగా, ఈ కేసులో కుల ధృవీకరణ చెల్లుబాటు పత్రాలను పరిశీలనకు పంపని మాట నిజమేనని, అంత మాత్రాన రిటైర్మెంటు ప్రయోజనాలను నిలిపివేయరాదని జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్, జస్టిస్ వృశాలి వి.జ్యోషిలతో కూడిన ముంబై హైకోర్టు ధర్మాసనం పేర్కొంది. ఒక వ్యక్తి రిటైర్ అయ్యే రోజు నాటికి అతనిపై శాఖా పరమైన లేదా న్యాయ పరమైన చర్యలు ప్రారంభించినపుడు మాత్రమే అతని గ్రాడ్యుటీ పెన్షన్ సదుపాయాలను నిలిపివేయవచ్చని పెన్షన్ పథకంలోని 45వ నిబంధన చెబుతోందని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిటీషనర్ రిటైర్మెంటుకు ముందు శాఖా పరంగా అతనిపై ఏలాంటి ధర్యాప్తు జరగలేదని, అతని పెన్షన్ ప్రయోజనాలను నిలిపివేసేందుకు తగిన కారణాలేమీ లేవని రిటైర్మెంటు ప్రయోజనాలను నిలిపేస్తామంటూ ప్రభుత్వం పిటీషనర్‌కు రాసిన లేఖలో కూడా పేర్కొనలేదని సూపర్ న్యూమరీ పోస్టులో నియమితుడు కాకుండానే రిటైర్ అయినందున అతని పెన్షన్ ప్రయోజనాలు నిలిపివేయడానికి తగిన కారణం లేదని ధర్మాసనం వివరిస్తూ గతంలో యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ కె.వి.జానకి రామన్ రిపోర్టెడ్ ఇన్ ఎఐఆర్ 1991 ఎస్‌సి-2010 కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఉటంకిస్తూ ముంబై హైకోర్టు పిటీషనర్ ఉద్యోగ విరమణ రోజున అతనికి కేవలం షోకాజు నోటీసు మాత్రమే ఇచ్చారని, శాఖా పరమైన ధర్యాప్తు ప్రారంభించినట్లుగా దీనిని పరిగణించరాదని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో ఎప్పటికప్పుడు పదోన్నతి పొందారని, అనంతరం పదవీ విరమణ జరిగిందని, అతను సర్వీసులో వుండగా క్రమశిక్షణా పరమైన ఏలాంటి ధర్యాప్తు జరగలేదని, అందు వల్ల అతని రావలసిన పెన్షన్‌ను నిలిపేయడం సరికాదని ధర్మాసనం స్పష్టం చేసింది. పిటీషనర్ తన కులానికి సంబంధించి సత్య దూరమైన విషయాలు చెప్పినట్లుగా ఏ ధర్యాప్తులోను నిరూపణ కాలేదని, రిటైర్డ్ అయ్యే తేదీ వరకు ఆయనపై ఏలాంటి విచారణ జరగలేదని, కాబట్టి ఆయనకు రావలసిన పెన్షన్, ఇతర బకాయిలను నిర్ణీత కాలంలో చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది.

విధాన్ సే సమాధాన్ జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో

## మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు




**కడప లీగల్, అక్టోబరు 5, ప్రభాతవార్త:**
విధాన్ సే సమాధాన్ జాతీయ మహిళా కమిషన్ మరియు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్ పర్సన్ కం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్, చెన్నూరు ఎంపీడీవో ఆఫీసు కార్యాలయం సమావేశ మందిరంలో బ్లాక్ స్థాయిలో మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్లాక్ స్థాయిలో మహిళలకు మహిళా చట్టాల పట్ల అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళా సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహ హింస, వరకట్న వేధింపులు, మహిళల పట్ల క్రూరత్వం, లైంగిక వేధింపులు, అపహరణ, యాసిడ్ దాడి, అత్యాచారం, గ్యాంగ్ రేప్, మహిళలకు సమాన పనికి సమాన వేతనం తదితర చట్టాల గురించి వివరించారు. వన్‌స్టాప్ సెంటర్ (సఖి) లక్ష్యాలు తదితర అభివృద్ధి, నైపు ణ్య పథకాల వినియోగం గురించి వివరించారు. అలాగే నేషనల్ కమిషనర్ ఫర్ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబరు 7827170170 ఆపదలో మహిళలకు పోలీసులు 24 గంటలు ఆన్‌లైన్ సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లు న్యాయవాది హిమజ, వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అశ్విని, చెన్నూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తమ రాజు, ఎంపీడీవో అడ్మినిస్ట్రేటర్ గంగాదేవి, పారా లీగల్ వాలంటరీలు, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో...

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 05, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని విశ్వభారతి స్కూల్ సమీపంలో వెలసిన సర్వమంగళదేవి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు శ్రీ అన్నపూర్ణదేవిగా అమ్మవారిని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరిస్వామి అలంకరించారు. మహిళలు వేకువజాము నుంచి ఆలయానికి విచ్చేసి విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకుమార్చనలు, మంగళ హారతుల, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఓబులేశ్వరమ్మ, ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్‌రెడ్డి, భూదేవమ్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





ముద్దనూరు లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు శరన్నవ రాత్రులలో భాగంగా మూడవ రోజు శ్రీ మీనాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది.